క్లుప్తంగా

మంత్రికి ఆహ్వానం
మరిపెడ రూరల్: ఈ నెల 30న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మరిపెడ మండలం నూతన కార్యవర్గ అభినందన సభకు రావాలని మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్‌ను జర్నలిస్టులు ఆహ్వానించారు. మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
నెహ్రూసెంటర్: జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామకృష్ణ, మహేష్, శేఖర్, రమేష్, దేవేందర్, మహేందర్, సారయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీఓ 317 రద్దు చేయాలి
మహబూబాబాద్: జీఓ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడారు.

పార్టీ బలోపేతానికి కృషి
దంతాలపల్లి: డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషిచేయాలని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రామచంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని 7వ వార్డులో మంగళవారం ఆయన మాట్లాడారు.

హైవేపై సంత నిర్వహించొద్దు
గూడూరు: మండల పరిషత్ సమీపంలో ప్రతీ బుధవారం జరిగే వారంతపు సంత (అంగడి) ఇక నుంచి సంతకు కేటాయించిన ప్రదేశంలో నిర్వహించాలని, జాతీయ రహదారికి ఇరువైపులా నిర్వహించొద్దని సర్పంచ్ రమేష్‌నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి భీమానాయక్, ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్ పాల్గొన్నారు.

వైద్యాధికారుల విచారణ
డోర్నకల్: డోర్నకల్ పట్టణంలో ఓ విద్యార్థినికి డెంగీ నిర్ధారణ కావడంతో సమాచారం అందుకున్న వైద్యాధికారులు మంగళవారం విచారణ జరిపారు. డీఎంఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, సీహెచ్ఓ పురుషోత్తం విద్యార్థిని ఇంటికి వెళ్లి విచారణ జరిపి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

వార్డుల్లో ఫాగింగ్
మహబూబాబాద్: మానుకోట మున్సిపల్ పరిధిలో ఖాళీ స్థలాలు సమస్యలకు నిలయాలుగా దోమలు, ఈగలు, పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారాయి. దీంతో సాక్షిలో ఈనెల 25న ఖాళీ స్థలం.. మురికి కూపం అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ధర్మన్న కాలనీ, సిగ్నల్ కాలనీల్లో ఫాగింగ్ చేయించారు.

స్థానికులకే అవకాశం ఇవ్వండి
నెల్లికుదురు: మహబూబాబాద్ నియోజకవర్గంలో స్థానికులకే ఎమ్మెల్యేగా పట్టం కట్టాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ ప్రజలను కోరారు. పల్లె పల్లెకు బీజేపీ ఇంటింటికీ హుస్సేన్ నాయక్ ఆశీర్వాద యాత్ర మంగళవారం మండలంలోని వావిలాల, నర్సింహులగూడెం గ్రామంలో సాగింది. చందు రాజు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపు
మరిపెడ: స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర అన్నారు. కమిషనర్ రాజు, బుచ్చిరెడ్డి ఉన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
నెహ్రూసెంటర్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు నాళ్ల లక్ష్మీనర్సింహారావు మంగళవారం అన్నారు. ఈ నెల 30న హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలన్నారు. పాండురంగయ్య, వీరన్న, గిరిధర్‌గుప్త, సదాశివుడు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'గృహలక్ష్మి' వర్తింపజేయాలి
దంతాలపల్లి: అర్హులందరికీ 'గృహలక్ష్మి' వర్తింపజేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మంగళవారం అన్నారు. బీసీ రుణాలు, గృహలక్ష్మి దరఖాస్తులకు తక్కువ గడువు విధించారని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ కమిషన్‌ను రద్దు చేసి గ్రూప్ -1 పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెంకన్న, రామ్మూర్తి, కృష్ణ, రామచంద్రు, యాకయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులుగా గుర్తించాలి
మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పనిచేస్తున్న దడవాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వ్యవసాయ మార్కెట్ దడవాయి సంఘం రాష్ట్ర కోశాధికారి సరసాని సురేందర్ రెడ్డి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.


మహబూబాబాద్ రూరల్: శ్రీరామ ఆలయంలో..


కురవి: పూజలు చేస్తున్న భక్తులు


మునిగలవీడులో అన్నదాన కార్యక్రమం


మహబూబాబాద్: అన్నదానం ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్

గణపతికి పూజలు.. అన్నదానం

వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతోన్నాయి.. ఉత్సవాల్లో భాగంగా గణపతి మండలాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
– సాక్షి నెట్‌వర్క్


గూడూరులో గణపతికి 108 రకాల నైవేద్యాలు


దోర్నకల్‌లో నిమజ్జన వేడుకలు


గార్లలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ సత్యనారాయణ


తండధర్మారంలో..


బయ్యారంలోని శివాలయంలో..


గూడూరు సనాతన శివాలయంలో..

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
మహబూబాబాద్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే షాదీముబారక్, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు

మతోన్మాద పార్టీలకు బుద్ధి చెప్పాలి
తొర్రూరు: మతోన్మాద పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్‌కు 150 ఏళ్లు నిండిన సందర్భంగా ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వీరన్న, రాములు, యాకయ్య, బీకు, వెంకటయ్య పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి
నెహ్రూసెంటర్: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా కార్యదర్శి చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మంగళవారం డిమాండ్ చేశారు. అవినీతిపై ఉద్యమిస్తున్న చరణ్‌పై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడాన్ని ఖండిస్తున్నామన్నారు.

'పార్టీ పథకాలుగా మారుస్తున్నారు'

మహబూబాబాద్ రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయాలని సీపీఐ మండల కార్యదర్శి తండా సందీప్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను పార్టీ పథకాలుగా మారుస్తున్నారని ఆరోపిస్తూ మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్లో సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, వాటర్ ట్యాంక్ ఎక్కి మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తండా సందీప్ హాజరై మాట్లాడుతూ ముడుపుగల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అసలైన లబ్ధిదారులకు అందడం లేదని, గృహలక్ష్మి, బీసీ రుణాలను కేవలం బీఆర్ఎస్ లీడర్లకు, కార్యకర్తలకు ఇస్తూ అసలైన లబ్ధిదారులను మోసం చేస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని కోరారు. రూరల్ ఎస్సై రాంచరణ్ సంఘటన స్థలానికి చేరుకొని ఎంపీడీఓ వెంకటేశ్వర్లుతో మాట్లాడించి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో తండా సతీష్, తేజావత్ శ్రీను, గుణగంటి శేఖర్, తండా రాములు, ఎడెల్లి ఎల్లయ్య, పాలగాని అరుణ్, జుజ్జూరి సాయి, తేజావత్ విజయ్, జిలకర నరసయ్య, తేజావత్ వినయ్, ఉపేందర్ పాల్గొన్నారు.


ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపుతున్న నాయకులు

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

గంగారం : ఎన్నికల ఇచ్చిన హామీ మరిచిపోయి, మళ్లీ ఎన్నికలు రాగానే కొత్త పథకాలు అంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ చూస్తుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. అనంతరం పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో చేరారు. కార్యక్రమంలో గంగారం, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీలు రమసురేష్, పుష్పలత శ్రీనివాస్, ఎంపీపీలు సువర్ణపాక సరోజన జగ్గారావు, విజయరూప్‌సింగ్, వీరభద్ర పోతయ్య, విజయ, సాంబయ్య, సమ్మయ్య, వెంకటలక్ష్మీ పురుషోత్తం, మొగిళి, సయ్యద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
కొత్తగూడ: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. స్థానిక క్రీడా పాఠశాలలో ఎస్‌జీఎఫ్ఐ మూడు మండలాల స్థాయి క్రీడలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయ, జెడ్పీటీసీ పుష్పలత పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. కొత్తగూడ పాకాల రోడ్డు పనులను సీతక్క పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

అరకొర జీతాలతో అంగన్‌వాడీల అవస్థలు

చిన్నగూడూరు: అరకొర జీతాలతో అంగన్‌వాడీ ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపారు. నగేష్, శ్రీను, జీవన్, కిరణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అరెస్టు
గూడూరు: సమస్యల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడికి గూడూరు నుంచి బయల్దేరిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆటో వాహనంతోపాటు వారిని స్టేషన్‌కు తరలించి తర్వాత వదిలేశారు.


సంఘీభావం తెలుపుతున్న రాంచంద్రునాయక్

జోనల్‌స్థాయి క్రీడాపోటీల్లో విద్యార్థుల ప్రతిభ


దంతాలపల్లి: బహుమతి అందజేస్తున్న డేవిడ్

బయ్యారం: మహబూబాబాద్ మండలం రెడ్యాలలో రెండురోజుల పాటు నిర్వహించిన జోనల్‌స్థాయి ఖోఖో, కబడ్డీ పోటీల్లో మండల విద్యార్థులు కబడ్డీలో బాలురు ప్రథమ, వాలీబాల్, ఖోఖో, కబడ్డీలో బాలికలు ద్వితీయ స్థానం సాధించారు.

మహబూబాబాద్ అర్బన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడల్లో మానుకోట గిరిజన ఆశ్రమ బాలురు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు హెచ్‌ఎం కిషన్ నాయక్ మంగళవారం తెలిపారు. రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల మహబూబాబాద్ నుంచి అండర్ 14, అండర్ 17 లో వాలీబాల్‌లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. వట్టం శంకర్, ఉపాధ్యాయులు సాంబయ్య, దేవుల పాల్గొన్నారు.

గార్ల: జోనల్‌స్థాయి క్రీడా పోటీల్లో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఖోఖో అండర్-14 విభాగంలో ఖోఖోలో ప్రథమ, అండర్-17 ఖోఖోలో సైతం ప్రథమ, అండర్-17 కబడ్డీలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థినులను హెచ్‌ఎం కోటేశ్వరి అభినందించారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ సెకండరీ పాఠశాలలో సోమవారం ప్రారంభమైన 67వ ఎస్‌జీఎఫ్ క్రీడలు మంగళవారం ముగిశాయి. ఈ క్రీడల్లో పెద్దవంగర, తొర్రూరు, దంతాలపల్లి విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. సర్పంచ్ దర్శనాల సుష్మిత, ఎంపీటీసీ యాకన్న, వేణుమాధవరెడ్డి, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో మండల కేంద్రంలోని జెడ్పీ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని కీర్తి ద్వితీయ స్థానంలో నిలిచింది. మంగళవారం అదనపు కలెక్టర్ డేవిడ్ కీర్తికి బహుమతి అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవరెడ్డి, గైడ్ ఉపాధ్యాయుడు యాకుబ్‌ఆలీ ఉన్నారు.

సభను విజయవంతం చేయాలి
మహబూబాబాద్ అర్బన్/నెహ్రూసెంటర్/తొర్రూరు: రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న గౌడులు ఐక్యమై అక్టోబర్ 1న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో జరిగే గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ జేఏసీ బోనగాని యాదగిరి గౌడ్, వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో గోపా రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వెంకన్న గౌడ్, మేరుగు శంకర్, వెంకన్న, శ్రీనివాస్, విక్రమ్, నాగార్జున, రమేష్, మోహన్, మధు, పవన్ కుమార్, దూలం శ్రీనివాస్, రాయిపల్లి అశోక్, నాగపురి అశోక్, హేమాద్రి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆమె పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.
– సాక్షి నెట్‌వర్క్


దోర్నకల్: ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న చైర్మన్, కమిషనర్


కురవి: సూదనపల్లి స్కూల్‌లో..


మహబూబాబాద్ రూరల్‌లో..


మహబూబాబాద్ అర్బన్: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మరిపెడలో..


నైనాల గ్రామంలో..


గూడూరులో..


అబ్బాయిపాలెంలో..


చిన్ననాగారం గ్రామంలో..


కేసముద్రం: పూలమాల వేస్తున్న మాజీ సర్పంచ్


నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న ఎంఎస్పీ నాయకులు


బయ్యారంలో పూలమాల వేస్తు..


చిన్నగూడూరులో..


తొర్రూరులో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో బీజేపీ నాయకులు

జర్నలిస్టుకు ఆర్థికసాయం
కురవి: మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు గండమల రోశయ్య కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుండటంతో మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కురవి మండల శాఖ ఆధ్వర్యంలో రూ.10వేలు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల జర్నలిస్టు కొప్పుల శ్రీనివాస్‌ను యూనియన్ ఆదుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గుంటి సురేష్, ప్రమోద్‌నాయక్, పూర్ణచందర్, నిలుగొండ రాజు, ఆమెడ నాగరాజు, గడీల రంజిత్‌కుమార్, నద్దునూరి మహేష్, వీరన్న, వెంకటరెడ్డి, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి
మహబూబాబాద్: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల లింగయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరయ్య, పోషయ్య, జార్జి, వెంకటరత్నం పాల్గొన్నారు.

వాహన తనిఖీలు
చిన్నగూడూరు: మండల కేంద్రం శివారులో ఎస్సై సంతోష్ కుమార్ సిబ్బందితో కలిసి మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.

డీజేలు నిషేధం
డోర్నకల్/కురవి: వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు, కురవి, సీరోలు ఎస్సైలు గోపి, రమాదేవి మంగళవారం తెలిపారు. వినాయక ఊరేగింపులో డీజేలు వాడితే సీజ్ చేసి కోర్టులో స్వాధీనపరుస్తామని హెచ్చరించారు.

మిర్చి పంట ధ్వంసం
బయ్యారం: మిర్చి పంటకు బొబ్బ రోగం వ్యాపించడంతో ఓ రైతు పంటను ధ్వంసం చేసిన ఘటన మంగళవారం మండలంలోని జగ్నితండాలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన లకావత్ వెంకన్న 1.20 ఎకరాల భూమిలో మిర్చి పంటను సాగు చేశాడు. పంటకు బొబ్బ రోగం వ్యాపించడంతో మందులను పిచికారీ చేసినా ఫలితం లేకపోవడంతో ట్రాక్టర్‌తో పంటను తొలగించాడు. ధ్వంసం చేసిన పంటకు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు పేర్కొన్నారు.

బావిలో పడి వృద్ధురాలి మృతి
నెల్లికుదురు: మండలంలోని ఆలేరులో ప్రమాదవశాత్తు బావిలో పడి పటేరు సుజాత (80)మృతి చెందినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. సుజాత మతిస్థిమితం సరిగా లేక ఈ నెల 25న ఇంట్లో నుంచి బయటకువెళ్లి సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఈక్రమంలో గ్రామానికి చెందిన కాలేరు మధుకర్ ఇంటి బావిలో పడిమృతిచెందినట్లు గ్రామస్తులు గుర్తించారని తెలిపారు. సుజాత కుమారుడు నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముట్టడిని జయప్రదం చేయాలి
మహబూబాబాద్ అర్బన్ : రెండో విడతలో లబ్ధిదారులందరికీ గొర్రెల పంపిణీ చేయాలని, అక్టోబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. అనంతారంలో మంగళవారం సొసైటీ అధ్యక్షుడు కోడి మురళి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కోడి నాగలక్ష్మి, శ్రీనివాస్, కుమార్, శీను, మహేష్ బత్తుల కృష్ణ పాల్గొన్నారు.

వేబ్రిడ్జిపై తూకం వేయాలి
కేసముద్రం: మార్కెట్ అధికారుల సమక్షంలో కొనుగోలు చేసిన సరుకులకు తాము చూపిన వేబ్రిడ్జిపై కాంటా పెట్టి, చీటీపై మార్కెట్ ఆఫీస్ సీల్‌వేసి పంపించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ కేసముద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో వేబ్రిడ్జిపై తూకంలో తేడా వచ్చిందంటూ సోమవారం రైతులు రాస్తారోకోకు దిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు తూకంలో వ్యత్యాసం రాకుండా ఉండేందుకు, వే బ్రిడ్జి ఆఫీస్‌లో మార్కెట్ సూపర్‌వైజర్, దడువాయిలను నియమించి, వారితో వెరిఫికేషన్ చేయించి, చీటీపై సంతకం చేసి, తమ ఆఫీస్ కు పంపించాలని, అప్పుడే తాము రైతులకు డబ్బులు కానీ, చెక్కులను అందిస్తామని వ్యాపారులు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుకిరణ్, మురళి, జనార్దన్‌రెడ్డి, సమ్మయ్య, బాబ్జి, పాల్గొన్నారు.

వినతిపత్రం
మహబూబాబాద్ అర్బన్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి నవీన్ నికోలాస్‌ను బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్ కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఖమ్మం ఆర్సీఓ మహబూబాబాద్ జిల్లాపై చిన్నచూపు చూస్తున్నారని, ఆర్సీఓ చేసిన అవినీతి అక్రమాలుపై విచారణ జరపాలని కోరారు. ఇనుగుర్తి సోషల్ వెల్ఫేర్ (బాలికల)లో అసిస్టెంట్ కేర్ టేకర్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి
గూడూరు: కేజీబీవీల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందిని ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, మ ధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని బాలికలు, బాలుర, బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. రమేష్, సోమ రవి, కార్తిక్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి
తొర్రూరు: కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. ఖానాపురానికి చెందిన ఎండీ షరీఫ్(29) దంపతుల మధ్య తగాదా జరిగింది. దీంతో భార్య మరియంబీ స్పిరిట్ తాగింది. షరీఫ్ వల్లే తమ కుమార్తె ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిందని ఆమె తల్లిదండ్రులు ఆయనకు ఫోన్ చేసి దూషించారు. దీంతో షరీఫ్ ఈ నెల 10న పురుగుల మందు తాగి, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

వైన్స్‌కు అనుమతి ఇవ్వొద్దు
మహబూబాబాద్: కంకరబోడ్ ప్రాంతంలో ఇప్పటికే రెండు వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ ఉండగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మరో వైన్స్‌కు అనుమతి వస్తుందని పలువురు ఇల్లు అద్దెకు తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారని అనుమతి ఇవ్వొద్దని ఆ ప్రాంతవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆప్రాంతవాసులు ముబీన్, హకిల్ మాట్లాడారు. సుమారు 200 మంది సంతకాలతో వినతి పత్రం అందచేసిన్నట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంధసిరి శ్రావణ్, మండల అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సంపత్, గోపాల్, మహేందర్, భీరయ్య, చరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మహావీర్ భగవాన్‌కు అభిషేకాలు
గార్ల: దస్‌లక్షణ్ పర్వ్‌ను పురస్కరించుకొని 8వ రోజు జైన్‌లు మంగళవారం గార్లలోని జైన్ మందిరంలో జైన్‌ల ఆరాధ్య దైవం మహావీర్ భగవాన్‌కు అభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా విజయ్‌జైన్ మాట్లాడుతూ.. ఉత్తమ్ త్యాగ్ ధర్మాన్ని ప్రజలందరూ పాటించాలని, సుఖః సంతోషాలతో జీవించాలని కోరారు. మహావీర్ జైన్, మహేందర్‌జైన్, వినోద్‌జైన్, విమల్‌జైన్, పదంజైన్, గోపాల్‌జైన్, నతీన్‌జైన్, సంజీల్‌జైన్, ఆకాష్‌జైన్, ప్రవీణ్‌జైన్, సంకేత్‌జైన్ పాల్గొన్నారు.